నిఘా నేత్రం.. భద్రత కట్టుదిట్టం

- సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ
- కమ్యూనిటీ ప్రోగ్రామ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు


సీసీకెమెరా రికార్డును మానిటరింగ్‌లో పరిశీలిస్తున్న ఎస్సై ఎస్.శ్రీధర్, (ఇన్‌సెట్లో సీసీకెమెరాలు)

ఎలిగేడు: నేరాల నియంత్రణకు పోలీసులు చర్యలు కట్టుదిట్టం చేశారు. ప్రధానంగా శాంతిభద్రతలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మండలంలోని పలు గ్రామాలను నిఘానేత్రం కిందకు తీసుకొచ్చారు. మండలంలోని ఆయా గ్రామాల్లో భద్రతకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. రోజురోజుకూ నేరాలు పెరుగుతున్నాయి. నిందితులను పట్టుకునేందుకు పోలీసు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రమాదానికి కారణమైన వాహనాలను, సులభంగా గుర్తించవచ్చు. దీంతో బాధితులకు సత్వర న్యాయం జరిగే అవకాశం ఉంది. దీంతో గ్రామాల్లోని ప్రతీ వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

24గంటల నిఘా..

రాష్ట్ర ప్రభుత్వం స్నేహపూర్వక పోలీసు విధానాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో ప్రజలకు దగ్గరవుతూనే ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. జూలపల్లి పోలీసు స్టేషన్‌పరిధిలో ఎలిగేడు, జూలపల్లి మండలంలో 24గంటల నిఘా ఉండనుంది. ఎలిగేడు, జూలపల్లి మండల కేంద్రాల్లో ప్రధాన చౌరస్తాలలో, ఎలిగేడు మండలంలోని ధూళికట్ట, ముప్పిరితోట, లోకపేట, సుల్తాన్‌పూర్‌తోపాటు పలు గ్రామాల్లో, జూలపల్లి మండలంలోని పెద్దాపూర్, తేలుకుంట, వడుకాపూర్, కాచాపూర్ గ్రామాల్లో మొత్తం దాదాపు 109 కెమెరాలు మండల కేంద్రాలు ఆయా గ్రామాలల్లో ప్రధానమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి నిఘా పటిష్టం చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపులోకి తీసుకువస్తున్నారు. దొంగతనాలు, చైన్‌స్నాచింగ్, మోసాలు, ఈవ్‌టీజింగ్ తదితర సంఘటనలు అరికట్టేందుకు అవకాశం ఏర్పడిందని పోలీసులు పేర్కొంటున్నారు.

ప్రజల భాగస్వామ్యం

మండలంలోని ఆయా గ్రామాల్లో పోలీసులు కమ్యూనిటీ కార్యక్రమం ద్వారా ప్రజలను భాగస్వాములను చేస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ సీసీ కెమెరాలపై అవగాహన కల్పించి, ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ప్రజల కమ్యూనిటీ ద్వారా వాణిజ్య, వ్యాపార, వర్తక సంఘాల ప్రతినిధులతో సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

నేరాల నియంత్రణకు తోడ్పాటు



సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ సాధ్యమవుతుంది. నిందితులను పట్టుకోవడం సులభం అవుతుంది. రోడ్డు ప్రమాద సంఘటనలు, చోరీల ఘటనల ఆధారాలు లభిస్తాయి. ఎలిగేడు, జూలపల్లి మండల కేంద్రాలతో పాటు ప్రలు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. శాంతిభద్రతలు కట్టుదిట్టం చేసేందుకు కృషి చేస్తున్నాం.

– శ్రీధర్, ఎస్సై, జూలపల్లి

రైల్వే సమాచారం (రామగుండం)

రామగుండం నుంచి ప్రతీ ఆదివారం బల్హార్షా, వరంగల్ వైపు రాకపోకలు సాగించే వారాంతపు రైళ్లు



బల్హార్షా వైపు..

22646 అహల్యనగరి ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.10.01లకు
03226 దాణాపూర్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం గం.01.30లకు
22152 పూణే ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం గం.2.30లకు
16031 అండమాన్ ఎక్స్‌ప్రెస్ రాత్రి గం.07.00లకు
17007 దర్భాంగ ఎక్స్‌ప్రెస్ అర్ధరాత్రి గం.1.50లకు
07647 సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ అర్ధరాత్రి గం.12.15లకు

వరంగల్ వైపు..

07022 దాణాపూర్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం గం.04.40లకు
16032 అండమాన్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం గం.2.51లకు
12772 సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.3.24లకు
22647 కోర్బా ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.10.29లకు
05303 గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 12.00లకు

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


సుల్తానాబాద్: మెడల్ అందిస్తున్న నిర్వాహకులు


పెద్దపల్లిరూరల్: ప్రశంసాపత్రంతో విద్యార్థులు

సుల్తానాబాద్: జాతీయ కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన జి.హర్షవర్దన్ రెండు బంగారు పథకాలు సాధించినట్లు మాస్టర్ సతీశ్ తెలిపారు. సికింద్రాబాద్ మారేడుపల్లిలోని కన్వెన్షన్ హాల్లో జాతీయ స్థాయి కరాటే కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. సుల్తానాబాద్ నుంచి మంకీ ఫీస్ట్ కుంగ్ ఫూ అకాడమీ నుంచి అండర్–14 విభాగంలో హర్షవర్దన్ కటా, స్పారింగ్ విభాగాల్లో రెండు బంగారు పథకాలు సాధించినట్లు అకాడమీ మాస్టర్ జి.సతీశ్ తెలిపారు.

ట్రినిటి విద్యార్థికి బంగారు పథకం

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ట్రినిటి సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థిని కొలిపాక అభిజ్ఞ కరాటే పోటీల్లో కటా విభాగంలో ప్రతిభ ప్రదర్శించి బంగారు పతకం సాధించింది. కరీంనగర్‌లో నారాయణరెడ్డి మెమోరియల్ కప్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. మేయర్ సునీల్ రావు కరీంనగర్‌లో గోల్డ్ మెడల్ అందించారు.

స్నేహితుల దినోత్సవం సంబరాలు


గోదావరిఖని: కేక్ కట్ చేస్తున్న నాయకులు


కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్‌లో..


సుల్తానాబాద్: స్వీట్లు తినిపిస్తున్న స్నేహితులు

జ్యోతినగర్: గోదావరిఖని ఐక్య స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలో జరిగిన వేడుకల్లో స్వచ్ఛంద సంస్థల అధ్యక్షుడు మంంచికట్ల దయాకర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఐత శివకుమార్, మద్దెల దినేశ్, చందుయాదవ్, గోలివాడ చంద్రకళ, కంది సుజాత, బిల్లా శ్రీదేవి, గాదం సరిత, మేడగోని స్వప్న, కొండు రమాదేవి, కందుకూరి శాంతి, సుభద్ర, భవాని, సౌజన్య, రమాదేవి, స్వరూప పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా వేడుకలు

గోదావరిఖని: స్థానిక ప్రధాన చౌరస్తా వైట్‌హౌస్ వద్ద ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు దీటి బాలరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు చెరుకు బుచ్చిరెడ్డి, పోలు భాస్కర్, మోహిత్ సన్నీ, ఎండీ.హమీద్, మహంకాళి అంజయ్య, పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మీనర్సయ్య, శీను, బాలసాని స్వామిగౌడ్, రమేశ్, అప్పరాజు, గంగాధర్, వెంకటి పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పట్టణంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. సముద్రాల ధర్మేందర్, కుమార్ కిషోర్, వీర శ్రీనివాస్, గోట్టం రమేశ్, మహేశ్, బాపూరావు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో దోస్తుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులతో పాటు పలువురు దోస్తులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో 1976–77లో పదో తరగతి చదువుకున్న నాటి విద్యార్థులు పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు.

క్లుప్తంగా

వైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం


సన్మానిస్తున్న సంఘం నాయకులు

గోదావరిఖని/గోదావరిఖనిటౌన్: వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వల సుజాతను స్థానిక వైశ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. గోదావరిఖని ప్రాంతానికి వచ్చిన సందర్భంగా స్థానిక మార్కండేయకాలనీలోని కోలేటి దామోదర్ ఇంట్లో సుజాతను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. వైశ్య సంఘం అధ్యక్షుడు నటరాజ్, నాయకులు కోలేటి శ్రీనివాస్, నార్ల ప్రసాద్, గుంత వినోద్, షేగంటి నరేశ్, షేగంటి విక్రం, నలమాసు మల్లికార్జున్, కొలిపాక సతీశ్ పాల్గొన్నారు.

కార్మికుల ప్రాణాలకు భరోసా కల్పించాలి

గోదావరిఖని: భూగర్భగనుల్లో పటిష్టమైన రక్షణ చర్యలు కల్పించి కార్మికుల ప్రాణాలకు భరోసా కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. భాస్కర్‌రావుభవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన జీడీకే–2వ గని జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు గాయపడ్డారని, దీనికి బాధ్యులను చేస్తూ యాజమాన్యం ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదన్నారు. నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, పర్లపెల్లి రామస్వామి, రంగు శ్రీనివాస్, మిట్ట శంకర్ పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో గంగమ్మతల్లి బోనాలు



జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో ఆదివారం గంగపుత్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గంగమ్మతల్లికి బోనాలు సమర్పించారు. స్థానిక పెద్ద చెరువు కింద ఉన్న వాగు ఒడ్డున దేవాలయంలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రఘువీర్‌సింగ్ మొక్కులు చెల్లించారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పెద్దపల్లి రాజేందర్, సభ్యులు ఆనంద్, సత్యసాగర్, సాయినాథ్, రామస్వామి, సత్తయ్య, సాంబమూర్తి, కల్లెపెల్లి అంజయ్య, జెకె యాదవ్, రవి, శంకర్ శ్రీనివాసరాజు, పాక రాములు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి


మాట్లాడుతున్న పోషం

జూలపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీజేపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పార్టీ అసెంబ్లీ ప్రబారీ ఆర్మూల్ల పోషం కోరారు. మండల కేంద్రంలో ఆదివారం మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై కలిసికట్టుగా పోరాటం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ ప్రవేశపెట్టిన మండల సమస్యల సాధన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. మండల ఇన్‌చార్జి తంగెడ రాజేశ్వర్ రావు, నాయకులు ఈర్ల శంకర్, బొజ్జ సంపత్, చిలుక తిరుపతి, సాయిల్ల రాజమల్లు, లక్కాకుల రమేశ్, మీస అభిలాష్, గుడిపాటి సంతోష్‌రెడ్డి, గడ్డం తిరుపతిరెడ్డి, తీగల అశోక్, అంజన్న, రమేశ్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

గోదావరిఖనిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి జోన్ చైర్మన్ గుంత వినోద్ జన్మదినం సందర్భంగా స్ఫూర్తి ఆధ్వర్యంలో అడ్డగుంటపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌లో పేషెంట్ బెడ్స్‌కు సంబంధించిన పరుపులు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే మార్కండేయకాలనీలోని కరీంనగర్ ఆశాజ్యోతి కేర్ అండ్ సపోర్ట్ సెంటర్‌లో హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అనంతరం స్థానిక బ్రహ్మంగారి గుడి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. స్ఫూర్తి రీజనల్ చైర్మన్ వేల్పూరి సంపత్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నార్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి శ్రీధరాచారి, కోదాటి ప్రవీణ్, జయప్రకాశ్, నరేశ్, శేగంటి విక్రమ్, రమణారావు, నటరాజ్, మల్లికార్జున్, బొల్లి రవికుమార్, విజేందర్, కొలిపాక సతీశ్, కటుకు ప్రవీణ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


మంథని: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు


ఎలిగేడు: ధూళికట్ట పాఠశాల 2009-10 బ్యాచ్

మంథని: మంథనిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2004–2007 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ ప్రిన్సిపాల్లు ముష్బుద్దీన్, దాదా సలాం, అధ్యాపకులు కమలారాణి, రజనీ, లక్ష్మీనారాయణతో పాటు పలువురు గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు సుమంత్‌రెడ్డి, సతీశ్, సంతోష్, అశోక్‌రెడ్డి, సంధ్య, సరిత, అనిత ఉన్నారు.

ధూళికట్టలో 2009–10 బ్యాచ్..

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009–10లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఫ్రెండ్‌షిప్‌డే సందర్భంగా వారు చదువుకున్న పాఠశాలలో సమ్మేళనం జరుపుకున్నారు. తమకు విద్యనేర్పిన గురువులను సన్మానించారు.

పద్మశాలీల అభివృద్ధికి పాటుపడాలి


శాశ్వత సభ్యత్వ కార్డులతో పద్మశాలీలు

పాలకుర్తి: మండలంలోని పద్మశాలీల అభివృద్ధికి పాటుపడాలని, అందరూ ఐక్యంగా ఉండి రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు కన్నం వెంకటేశ్ కోరారు. బసంత్‌నగర్‌లో ఆదివారం మండల పద్మశాలి కుల సంఘం సమావేశం నిర్వహించారు. కులసంఘం సభ్యులకు శాశ్వత సభ్యత్వ జిల్లా గుర్తింపు కార్డులు అందజేశారు. అనంతరం పాలకుర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఈసాలతక్కళ్లపల్లికి చెందిన ఓడ్నాల సురేశ్‌ను, జాయింట్ సెక్రటరీగా కన్నాల శాలపల్లికి చెందిన అరుకాల సతీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిని సత్కరించారు. చింతకింది నంబయ్య, చిలగాని రాజేశం, గడ్డం రాజమౌళి, గుండా రమేశ్, భీమనపల్లి రాంచందర్, నారాయణ పాల్గొన్నారు.

ఎస్సీల వర్గీకరణ వెంటనే చేపట్టాలి


మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు

గోదావరిఖనిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీల ఏబీసీడీల వర్గీకరణ వెంటనే చేపట్టాలని ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ సమావేశంలో భాగంగా ఆదివారం గోదావరిఖనికి చేరుకొని ముందుగా స్థానిక ప్రధాన చౌరస్తాలోని అమర వీరుల స్థూపానికి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్టీల్లో 13 నుంచి 14 తెగలు ఉన్నాయని, అందులో కొన్ని ఉపకులాలు ఆర్థికంగా, సామాజికంగా పూర్తిగా వెనకబడి ఉన్నాయన్నారు. వీరిలో ఇల్లు, భూమి, ఉపాధి, ఉద్యోగాలు లేని కుటుంబాలు ఉన్నాయని, వీరికి ప్రభుత్వ ఫలాలు పూర్తిగా అందడంలేదని పేర్కొన్నారు. వీరికి న్యాయం జరిగేలా ఎస్టీ వర్గీకరణ చేపట్టాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సంఘం జిల్లా కన్వీనర్ బిజిలి సతీశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు, రాష్ట్ర యూత్ కన్వీనర్ రేవెల్లి రాకేశ్, జిల్లా కన్వీనర్ బిజిలి సతీశ్, కోకన్వీనర్ అంగిడి కుమార్, కరీంనగర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కూతాడి శ్రీనివాస్, దుద్యాల బాపు, నాయకులు కెమసారం సారయ్య, లోగిని ఎల్లయ్య, మానుపాటి రవి, సార్ల పోశం, అంగిడి సమ్మయ్య, రేవెల్లి సంపత్, మానుపాటి అంజి, సార్ల తిరుపతి పాల్గొన్నారు.

నేత్రదానం


తిరుపతమ్మ కళ్లు సదాశయ ఫౌండేషన్‌కు అందిస్తున్న కుటుంబ సభ్యులు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన రామిని తిరుపతమ్మ(67)అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందింది. తిరుపతమ్మ కుటుంబ సభ్యులు నేత్రదానం చేయాలన్న ఉద్దేశంతో సదాశయ ఫౌండేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఫౌండేషన్ సభ్యులు తిరుపతమ్మ కళ్లను సేకరించారు. మృతురాలి కుటుంబ సభ్యులు రాజవీరు, శ్రీనివాస్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, మమత, సుమలత, పద్మను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శవణ్‌కుమార్, గ్రామస్తులు అభినందించారు. మాజీ సర్పంచు పుప్పాల నాగార్జున్‌రావు, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్యసలహాదారు రమేశ్, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా అధ్యక్షుడు నరహరి, లగిశెట్టి చంద్రమౌళి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సేవాసమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

గోదావరిఖనిటౌన్: వాసవి అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కొత్త కూరగాయల మార్కెట్ సమీపం, పలు ఏరియాల్లో ఆదివారం అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు వెనిశెట్టి నటరాజ్ శేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్యుల దాతల సాయంతో 17నెలలుగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు గడ్డం రవీందర్, బెనిశెట్టి వీరన్న, మోతుపాటి సత్యనారాయణ, రామిడి వెంకటముత్యం, కల్వల నరసయ్య, కోటగిరి శ్రీకాంత్, చిదురాల అశోక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామానికి కారెంగుల మల్లయ్యకు ఆదివారం మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, రామగిరి సేవాసమితి సభ్యులు రూ.5వేలు అందజేశారు. మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడన్న విషయం తెలుసుకున్న రామగిరి సేవాసమితి సభ్యులు రమణారెడ్డితో కలిసి ఆర్థికసాయం అందజేశారు. సమితి సభ్యులు వేము కనకయ్య, ఆర్ల మొగిళి, మెట్టు ప్రభాకర్, మామిడి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడి విగ్రహానికి నివాళి

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం నాయకులు మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులైన వారిని స్మరించుకున్నారు. వారసుల సంఘం నాయకులు బాలసాని వెంకటేశం, వెలగందుల శ్రీనివాస్, కోల రాజేశ్వర్‌రావు ఉన్నారు.

విద్యార్థికి అభినందనలు

ఓదెల: శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఓదెల గ్రామంలోని గీతాంజలి డిగ్రీ కళాశాల విద్యార్థి కుందారపు సంకీర్తనకు 8.9జీపీఏ మార్కులు సాధించింది. కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ పల్కపాటి రాజేశ్‌కుమార్ కళాశాలలో ఆదివారం విద్యార్థిని అభినందించారు.

హమాలీ సంఘం కార్యవర్గం ఎన్నిక

మంథని: మంథని హమాలీ సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నికైంది. సంఘం కార్యాలయంలో కాశెట్టి సురేశ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా అయిలి సంతోష్, ఉపాధ్యక్షుడిగా ఐలి సతీశ్, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల రామకృష్ణతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఆయుర్వేద ఔషధాలు పంపిణీ

సుల్తానాబాద్: జ్ఞాపకశక్తి, రోగ నిరోధకశక్తి, మేధాశక్తిని పెంపొందించే ఆయుర్వేద ఔషధాలను వికాస తరంగిణి సభ్యులు ఆదివారం పంపిణీ చేశారు. స్థానిక శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఔషధ పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ బాలాజీరావు ప్రారంభించారు. చిన్నజీయర్ ఆశ్రమంలోని ఆయుర్వేద ఆసుపత్రిలో తయారు చేసిన ఈ ఔషధం 16 ఏళ్లలోపు పిల్లలకు పంపిణీ చేసినట్లు వికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్, కోఆర్డినేటర్ పోదిల్ల రమేశ్ తెలిపారు. శ్రీరంగం, వనజ, పొన్నమినేని స్వరూప, సాదుల సునీత, గోట్టం రమేశ్, అల్లాడి భగవాన్ పాల్గొన్నారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మ ముద్రించాలి

పెద్దపల్లిరూరల్: కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కైలాసం డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. ఢిల్లీలో జరిగిన మహాధర్నాలో పాల్గొని వచ్చిన కైలాసంను దళిత సంఘం నేతలు సత్కరించారు. నాయకులు తిరుపతి, అమర్, మల్లేశ్, చంద్రకళ, సునీల్, శంకర్, శ్రీనివాస్, ఆశాద్రి, కరుణాకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆలయంలో భగవద్గీత పారాయణం

ధర్మారం: సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బండారి సురేశ్, ఇప్పనపెల్లి సురేందర్ అన్నారు. వీరి ఆధ్వర్యంలో ధర్మారం మండలం నందిమేడారంలోని అమరేశ్వరాలయంలో భగవద్గీత పారాయణం నిర్వహించారు. భగవద్గీత పారాయణం చదివి వినపించారు. అమరేశ్వరాలయం కమిటీ చైర్మన్ మణిశర్మతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దాడిలో గాయపడిన ప్రభుత్వ వైద్యుడికి పరామర్శ


వైద్యుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లిరూరల్/కాల్వశ్రీరాంపూర్: మండలంలోని నిట్టూరుకు చెందిన ప్రభుత్వ వైద్యుడు మహేందర్‌ను ఆదివారం ఎమ్మెల్యే విజయరమణారావు పరామర్శించారు. ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు చేసిన దాడిలో మహేందర్ గాయపడ్డ విషయం విదితమే. నాయకులు నారాయణ, ప్రదీప్, సంపత్ రావు, ఆంజనేయరావు ఉన్నారు.

నిరుపేదలకు నిత్యావసరాల పంపిణీ

కమాన్‌పూర్: మండలంలోని పలు నిరుపేద కుటుంబాలకు శ్రీసత్యసాయి సేవాదళ్, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అమృత కళశం పేరుతో నిత్యావసరాలను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, నల్లవెల్లి శంకర్, అనవేన లక్ష్మిరాజం, చారి, మహేందర్, శంకరయ్య, మోహన్, లక్ష్మణ్, చందు, జేకే తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును ప్రతీ ఒక్కరు గౌరవించాలి


సంబరాల్లో ఎస్సీ మాదిగ ప్రతినిధులు

రామగుండం: ఎస్సీ మాదిగ ఉపకులాలను ఏబీసీడీలుగా వర్గీకరించి ఎస్సీ వర్గాలకు సమన్యాయం కల్పించే దిశగా సుప్రీం వెలువరించిన తీర్పును ప్రతీ ఒక్కరు గౌరవించాలని జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బుసిపాక సంతోష్ మహారాజ్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు గంగాప్రసాద్ కోరారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహ కూడలిలో ఆదివారం సమితి ప్రతినిధులు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్‌కుమార్, రమేశ్, కల్వల రాయమల్లు, ఈదునూరి పోచం, సదానందం, జూల రవి, కుమార్, సాయిలు ఉన్నారు.

నేటి నుంచి స్వచ్ఛదనం–పచ్చదనం

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సోమవారం నుంచి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పద్మజ తెలిపారు. మొదటిరోజు గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సమస్యలు గుర్తించాలని సూచించారు.

పాఠశాల ఆవరణ బురదమయం



జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన గేటు లోపల నీరు నిలిచి బురదమయంగా మారింది. అధికారులు పట్టించుకోకపోవడంతో పాఠశాలలోకి వెళ్లేందుకు విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. చెప్పులు పట్టుకొని లోపలికి పోవాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.